teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 34 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 8 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## జనాభా లెక్కల వేళ స్వీయ గణన కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్

న్యూ ఢిల్లీ, జులై 07 (తీన్మార్ న్యూస్): రాబోయే జనాభా లెక్కింపు సమయంలో స్వీయ గణన కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇది జనాభా లెక్కింపు -2027 యొక్క రెండు దశలకు అందుబాటులో ఉంటుంది. సోషల్ మీడియా పోస్ట్ల శ్రేణిలో, రిజిస్ట్రార్ జనరల్ మరియు భారత జనాభా లెక్కల కమిషనర్ ఇది దేశంలో మొట్టమొదటి డిజిటల్ జనాభా లెక్కింపు అని మరియు ఇంగ్లీష్, హిందీ మరియు ప్రాంతీయ భాషలలోని మొబైల్ యాప్‌లను ఉపయోగించి డేటాను

మిగతా 2 లో



## రేవంత్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలపై హైకోర్టులో విచారణ

వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు



.. వివరాలు 2లో

## స్టార్ రేటింగ్ వ్యవస్థ పరిపాలన లాంఛనం కాదు

ప్రమాణాలు, భద్రత, కార్మికుల సంక్షేమానికి బలమైన కొలత

భారతదేశాన్ని బొగ్గు, ఖనిజాలలో స్వయం సమృద్ధిగా చేయాలి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



.. వివరాలు 2లో



# కౌన్ బనేగా? బీజేపీ దేశ్‌కి నేత!?

## కమల సింహాసనంపై 'త్రిశక్తుల' కన్ను?

- అనూహ్యం 'బీజేపీ పొలిటికల్ స్కెచ్'
- తెరపైకి నిర్మల సీతారామన్, పురంధేశ్వరి, వనతి శ్రీనివాసన్ పేర్లు
- 'సంఘ్' సూచనల మేరకు 'మహిళా నాయకత్వం'పై చర్చలు
- మొదలైన 'చర్చానీయాంశం'
- 'చీఫ్'గా జేపీ నడ్డా తర్వాత ఎవరు?



02

"భారతీయ జనతాపార్టీ ఆలోచనలెప్పుడూ అనూహ్యంగా ఉంటాయి.! ఇటు పార్టీ క్యాడర్..అటు జనాలు ఊహించినదానికి భిన్నంగా వారి నిర్ణయాలు తీసుకుంటూ ఎప్పటికప్పుడూ ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు.! దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల నియమితులైన 'బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవులే' నిదర్శనంగా పేర్కొనవచ్చు.! సరిగ్గా అలానే..ఏడాది కాలంగా 'పెండింగ్'లో ఉండిపోయిన 'బిజెపి జాతీయ అధ్యక్ష పదవి' ఎవరిని వరిస్తుందన్నది సస్పెన్స్‌గానే మిగిలిపోయింది.

## కృష్ణా నదికి పోటెత్తిన వరద

నిండుకుండలా మారిన ఆ నదిపై ఉన్న అన్ని ప్రాజెక్టులు

గేట్లు ఎత్తి దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్న అధికారులు



తెలంగాణ బ్యూరో, జులై 07 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి వరద పోటెత్తింది. దీంతో ఆ నదిపై ఉన్న అన్ని ప్రాజెక్టులు నిండుకుండల మారిపోయాయి. దీంతో అధికారులు గేట్లను ఎత్తి దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్నారు. ఇందులో భాగంగానే గత రెండు వారాలుగా జూరాల ప్రాజెక్ట్ నుంచి శ్రీశైలం జలాశయానికి భారీ వరద

మిగతా 2 లో

## గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంపై హైకోర్టులో కొనసాగిన విచారణ

మూడు అంశాలను లేవనేత్తిన పిటిషనర్ల తరపున న్యాయవాది

హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టులో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ సోమవారం కూడా

మిగతా 2 లో



## సిద్దిపేటలో పందులను తరిమేశారు

మెదక్ లో గాడిదలు మిగిలాయ్ వాటి సంగతి చూడాలి

పార్టీ శ్రేణులపై విమర్శలు గుప్పించిన కేటీర్

బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరిన మైనంపల్లి శ్రేణులు

కృతజ్ఞతలు తెలిపిన కేటీర్

మెదక్, జులై 07 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీలోకి సోమవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత మైనంపల్లి శ్రేణులు భారీగా చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. సిద్దిపేటలో పందులను తమ శ్రేణులు తరిమేశారని, మెదక్ లో కొన్ని గాడిదలు మిగిలాయని వాటి సంగతి కూడా మీరే చూడాలని అన్నారు. రేవంత్ రెడ్డికి

మిగతా 2 లో





## ఎన్నికల్లో "420" హామీలు అన్నీ ఎగబెట్టారు

కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ హరీశ్ రావు

ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు.. పరిపాలన కుంటుపడింది

ఎన్నికలు వచ్చాయని రైతుబంధు వేస్తున్నారా..?

నాట్లు నాట్లకు మధ్య కేసీఆర్ ఇస్తే..

ఓట్లు ఓట్లకు మధ్య రేవంత్ ఇస్తున్నారు

ప్రభుత్వ తీరుపై తీవ్రంగా ఆరోపించిన హరీష్ రావు

02

## రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఫిక్స్

ఈనెల 10న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం

మంత్రులందరూ హాజరుకావాలని ఆదేశాలు జారీ

ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల



హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈనెల 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్ లో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కేబినెట్ సమావేశం ప్రారంభం కానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో



ఒక్కో హామీ నెరవేరుస్తుంటే..

## ప్రతిపక్షాలు కాకిగోలేల..?

పదేళ్ల పాలనలో చేయని పనులు 18 నెలల్లో చేస్తున్నాం

ఇంధ్ర పత్రాల పంపిణి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

02

## మహిళా స్వయం సహాయక బృందాలకు తీపి కబురు

2029 వరకు ప్రమాద బీమా పథకం పొడిగింపు

స్త్రీ నిధి ద్వారా బీమా అమలుకు ఉత్తర్వులు



02




02

## కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం భేటీ

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న క్రీడా యూనివర్సిటీపై చర్చ

మరికొందరు కేంద్ర మంత్రులతో భేటీకానున్న సీఎం రేవంత్ రెడ్డి

## ప్రభుత్వ హాస్పిటల్స్ ఎక్విప్‌మెంట్‌పై శ్రద్ధ పెట్టాలి



02

టెక్నాలజీతో కూడిన పరికరాలు కొనుగోలు చేయాలి

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



ఆయిల్ పామ్ దిగుమతులపై

## సుంకాలు పెంచాలి

కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల డిమాండ్

02

# కౌన్ బనేగా? బీజేపీ దేశ్‌కి నేత!?

**న్యూఢిల్లీ, జూలై 7 :** "భారతీయ జనతాపార్టీ ఆలోచనలెప్పుడూ అనూహ్యంగా ఉంటాయి.! ఇటు పార్టీ క్యాడర్..అటు జనాలు ఊహించినదానికి భిన్నంగా వారి నిర్ణయాలు తీసుకుంటూ ఎప్పటికప్పుడూ ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు.! దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల నియమితులైన 'బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవులే' నిదర్శనంగా పేర్కొనవచ్చు.! సరిగ్గా అలానే..ఏడాది కాలంగా 'పెండింగ్'లో ఉండిపో యిన 'బిజెపి జాతీయ అధ్యక్ష పదవి' ఎవరిని వరిస్తుందన్నది సస్పెన్స్‌గానే మిగిలిపోయింది.అయితే ఈ చర్చల్లో భాగం గా ఈసారి 'జాతీయ అధ్యక్ష పదవికి మహిళను నియమిస్తారటన్న చర్చ 'నేషనల్ మీడియా'లో వెలువడుతున్న కథనాలు రెండు రోజుల నుంచి దేశవ్యాప్తంగా చర్చానీయాంశమవుతోంది.!

### కమల సింహాసనంపై 'త్రిశక్తులు'.?

బీజేపీ రాజకీయ వ్యూహంపై కొత్త చర్చకు దారి తీసిం ది. ఈసారి మహిళకు అధ్యక్ష పదవి ఇస్తారటన్న చర్చలకు రెక్కలొచ్చాయి.జాతీయ అధ్యక్ష రేసులో ముగ్గురు మహిళలు ఉన్నట్టు ఆ కథనాల సారాంశం.బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి కోసం పార్టీ నుంచి ముగ్గురు మహిళల పేర్లను అధిష్టానం పరిశీలిస్తున్నట్టు తెలిసింది. వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీ పురం ధేశ్వరి, ప్రముఖ న్యాయవాది వనతి శ్రీనివాసన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇటీవల పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్లతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరి గురించి చర్చించినట్టు తెలుస్తోంది. ప్రధాని మోదీ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత.. తుది నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందంటున్నారు.

### 'సంఘ్' సూచనల మేరకు.

ఆర్ఎస్ఎస్ సూచనలతో మహిళ అధ్యక్షురాలి వైపు.. బీజేపీ అధిష్టానం విస్తృతంగా చర్చలు చేస్తున్నట్టు 'నేషనల్ మీడియా' కథనాలు వైరలవుతున్నాయి. మహిళా నాయకత్వం ప్రతిష్టాత్మక..వ్యూహాత్మక ప్రయోజనాలను గుర్తించి, పార్టీ అత్యున్నత పదవికి మహిళను నియమించాలనే ఆలోచనను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆమోదించిందని వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవలి ఎన్నికల్లో మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో బీజేపీ విజయాల్లో మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషిం చారు. దీంతో బీజేపీ మహిళ అధ్యక్షురాలి వైపు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ బీజేపీ 'మహిళను.. జాతీయ అధ్యక్షురాలి'గా నియమిస్తే మొదటి సారి మహిళకు ఛాన్స్ ఇచ్చినట్లవుతుంది. అయితే ఓ సినిమా రచయిత ఓ సినిమాలో అంటారు.."మనకు పాలిచ్చే తల్లులు.. మనల్ని పాలించ లేరా.? అని.. ఓసారి ఇచ్చి చూద్దామని బీజేపీ అధిష్టానం సుదీర్ఘ చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది.. ఇదివరకు ఓసారి 'ఆపరేషన్ సింధూర్'ను విజయవంతంగా ముగించి ప్రపంచ వ్యాప్తంగా 'నారీ శక్తి' ఏంటో చాటి చెప్పారని ప్రభుత్వ పెద్దలు రుజువు చే సి చూపించారు కూడా.. సరిగ్గా అదే స్ఫూర్తితో 'త్రిశక్తు'ల్లో మరి ఏ 'నారీశక్తి'కి 'కమల సింహాసనం' దక్కుతుందో వెయిట్ అండ్ సీ.!!

## స్టార్ రేటింగ్ వ్యవస్థ పరిపాలన లాంఛనం కాదు



తెలంగాణ బ్యూరో, జులై 07 (తీన్మార్ న్యూస్): కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 7, 5-స్టార్ రేటెడ్ మైన్స్ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగింది. ఇందులో కిషన్ రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ భాగస్వాములు, అన్ని విజేతలను వారి అత్యుత్తమ నాయకత్వం, స్థిరమైన మైనింగ్‌కు నిబద్ధతకు ఈ రంగంలో నిజమైన మార్పు ఏజెంట్లుగా ఉన్నందుకు అభినందించారు. అలాగే స్టార్ రేటింగ్ వ్యవస్థ పరిపాలన లాంఛనం కాదని, పర్యావరణ ప్రమాణాలు, భద్రత, కార్మికుల సంక్షేమానికి బలమైన కొలత అని అన్నారు. మైనింగ్ రంగంలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి %+శీ×% పారామితులను సవరించడం, బలోపేతం చేయడం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అలాగే ఉత్తమ మైనింగ్ పద్ధతులను అవలంబించాలని, బీమా అందించడం ద్వారా, కార్మికుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా మైనింగ్ కార్మికుల సంక్షేమాన్ని నిర్ధారించాలని ప్రైవేట్ గని ఆపరేటర్లకు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. మైనింగ్ రంగంలో సంస్కరణలను తీసుకు రావడం, వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచడం, పెరిగిన ప్రైవేట్ పెట్టుబడులను సులభతరం చేయడానికి, భారతదేశాన్ని బొగ్గు, ఖనిజాలలో స్వయం సమృద్ధిగా చేయడానికి GoI యొక్క నిబద్ధతను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఫిక్స్

మొదటి పేజీ తరువాయి

నుంచి విడుదలైంది. ఈ సందర్భంగా మంత్రులందరూ హాజరుకావాలని పేర్కొన్నారు. అయితే ఈ కేబినెట్ సమావేశంలో లోకల్ బాడీ ఎన్నికలపై ప్రత్యేకంగా చర్చ జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నట్లు చెబుతున్నారు. సెప్టెంబర్ 30వ తేదీ లోపు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని హై కోర్టు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే పదో తేదీన జరగబోయే కేబినెట్ సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చే ఛాన్స్ ఉంది. అలాగే వర్షా కాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగే ఛాన్స్ ఉంది. ఈ వర్షా కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకునేలా ప్రణాళికలు రచించనున్నారు. అలాగే ఇతర సంక్షేమ పథకాల అమలుపై కూడా చర్చ జరిగే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లపై మరోసారి కేబినెట్ సమావేశంలో చర్చ జరగనుంది అంటున్నారు.

## ఆయిల్ పామ్ దిగుమతులపై సుంకాలు పెంచాలి

హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్): ఆయిల్ పామ్ దిగుమతులపై సుంకాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయిల్ పామ్ సాగుదారుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో నలుగురు దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో రాష్ట్ర మంత్రి తుమ్మల సంప్రదింపులు చేపట్టారు. ఆయిల్ పామ్ దిగుమతులపై ప్రస్తుత కస్టమ్స్ డ్యూటీని పెంచాలన్న అంశంపై ఈ చర్చలు జరిగాయని మంత్రి తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కేంద్రం క్రూడ్ పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల దేశీయ మార్కెట్‌లో చౌకగా దిగుమతి ఆయిల్ లభిస్తోందన్నారు. దీనివల్ల ఆయిల్ పామ్ ఉత్పత్తి చేస్తున్న దేశీయ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మిల్లర్లు, రిఫైనర్లు, రిటైల్ వ్యాపారులకు మాత్రం లాభాలు కలుగుతున్నాయని, ఇది రైతులకు అన్యాయం చేస్తోందని మంత్రి వెల్లడించారు. ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే దక్షిణాది రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని మంత్రి భావించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు, ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మిజోరం, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు ఆయన వ్యక్తిగతంగా లేఖలు పంపారు. ఆయిల్ పామ్ దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీ పెంచాలన్న డిమాండ్‌తో కేంద్రాన్ని కలవాలని, రైతుల పక్షాన గళం వినిపించాలని మంత్రి కోరారు. అవసరమైతే దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో ప్రత్యక్షంగా సమావేశమై, ఆయిల్ పామ్ సాగు దారులకు అనుకూలంగా దిగుమతి విధానాల్లో మార్పులు చేయాలన్న డిమాండ్‌ను వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్‌కు మినిమమ్ గ్యారంటీ ప్రైస్ రూ.25 వేలుగా నిర్ణయించాల్సిన అవసరాన్ని కూడా మంత్రి లేఖలో ప్రస్తావించారు. గతంలో మాదిరిగా క్రూడ్ పామ్ ఆయిల్ పై దిగుబడి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కోరారు. రైతుల హక్కులు, వారి జీవనోపాధి రక్షణ, దేశీయ ఆయిల్ పామ్ పరిశ్రమ స్థిరత్వం కోసం రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు.

## కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం భేటీ

తెలంగాణ బ్యూరో, జులై 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎంపీల బృందంతో కలిసి ఢిల్లీ లో పర్యటిస్తున్నారు. రెండు రోజులు ఈ పర్యటనలో భాగంగా సోమవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తెలంగాణలో ఏర్పాటు చేయనున్న క్రీడా యూనివర్సిటీపై చర్చించారు. అలాగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై కూడా సీఎం రేవంత్ రెడ్డి మన్సుఖ్ మాండవీయతో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం కేంద్రమంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, మనోహర్‌లాల్ ఖట్టర్‌తోనూ భేటీ కానున్న సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ బృందం బేటీ కానున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణ పనులకు సంబంధించి డీపీఆర్, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాలకు కేంద్ర స్థాయిలో మద్దతు పొందడమే లక్ష్యంగా చర్చలను జరపనున్నారు. అలాగే వర్షాకాలం పంటలు సాగు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రంలో యూరియా, ఎరువుల కొరతపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను సీఎం రేవంత్ కలవనున్నారు.

## ఎన్నికల్లో "420" హామీలు అన్నీ ఎగబెట్టారు



హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అన్నీ ఎగబెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, పరిపాలన కుంటుపడిందని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికలు వచ్చాయని రైతుబంధు వేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేలకు జీతాలు బంద్ పెట్టి మరి రైతుబంధు ఇచ్చామని గుర్తుకు చేశారు. నాట్లు నాట్లకు మధ్య కేసీఆర్ ఇస్తే ఓట్లు ఓట్లకు మధ్య రేవంత్ ఇస్తున్నారని అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అడ్డదారుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల్లో కోత విధించారని, మరీ నీకు కూడా ఏం కోత పెట్టాలో చెప్పాలని నిలదీశారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని రేవంత్ రెడ్డికి ఏం కోత పెట్టాలో చెప్పాలని కోరారు. మెడిగడ్డ ప్రాజెక్టు 20 నెలలు అయిన రిపేర్ చేయట్లేదన్నారు. అందులో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయని, కానీ వారి మెదడు మాత్రం కూలిందని విమర్శించారు. మేడిగడ్డ లేకపోయిన గోదావరిలో నీరు వస్తోందని, కన్నెపల్లి పంప్ హౌజ్‌లో మోటర్లు స్టార్ట్ చేస్తే నిజాంపేట్ మండలంలో చెరువులు నింపొచ్చని స్పష్టం చేశారు. నేను మాట్లాడితే అబద్ధాలు అంటున్నారు. తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని చెప్పినా ఏది అబద్ధం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ప్రశ్నించారు. శ్రీశైలంలో వరద వచ్చి 36 రోజులైంది అబద్ధమా? నువ్వు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయలేదనేది అబద్ధమా? పోయిన ఏడాది తెలంగాణకు రావాల్సిన 65 టీఎంసీల నీళ్లను ఏపీ సీఎం చంద్రబాబుకు అప్పగించి ఇక్కడి పంటలను ఎండబెట్టింది అబద్ధమా? అని ప్రశ్నించారు. పాలన చేతకాక మోటర్లు ఆన్ చేసి నీళ్లు ఇవ్వడం చేతగాక అబద్ధమని మంత్రి ఉత్తమ్ మాట్లాడుతున్నారని అన్నారు. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎక్కడ మాట్లాడాలో మాట్లాడుదామన్నారు. సీఎం రేవంత్ పాలన ఎలా ఉందంటే నీళ్లు ఆంధ్రాకు నిధులు ఢిల్లీకి అన్నట్లుగా ఉందని హాట్ కామెంట్స్ చేశారు. తాజాగా కూడా ఢిల్లీకి సీఎం మూటలు అందించేందుకే వెళ్లారని విమర్శలు గుప్పించారు.

## ఒక్కో హామీ నెరవేరుస్తుంటే.. ప్రతిపక్షాలు కాకిగోలేల..?



నాగర్ కర్నూల్, జులై 07 (తీన్మార్ న్యూస్): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేయని పనులు 18 నెలల ఇందిరమ్మ ప్రభుత్వంలో చేసి చూపుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఒక్కో హామీ నెరవేర్చుకుంటూ తాము వెళ్తుంటే ఆరు గ్యారెంటీలపై ప్రతిపక్షాలు కాకిగోల పెడుతున్నారని ధ్వజమెత్తారు. నాగర్ కర్నూల్ జిల్లాలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బై ఎలక్షన్స్ ఎక్కడ వస్తే అక్కడ మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని ఉప ఎన్నికలు ఎన్నికలు లేని మిగతా చోట్ల ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. అటువంటిది మేము కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్నబియ్యం ఇస్తున్నది కేవలం మీ దీవెనలతో ఏర్పడ్డ ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ఎవరూ మర్చిపోవద్దని కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ప్రజల దీవెనలు ఈ ప్రభుత్వానికి ఉండాలని కోరారు.

**పక్క రాష్ట్రంతో లాలూచిపడ్డది మీరు:**

తమ స్వలాభం కోసం తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తూ పక్క రాష్ట్రంతో లాలూచిపబడ్డది బీఆర్ఎస్, మాజీ సీఎం కేసీఆరేనని మంత్రి పొంగులేటి విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాణహిత ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలకులు తెరపైకి తీసుకువచ్చారని వారి వేసిన పునాదే ఈనాటి బనకచర్ల ప్రాజెక్టు అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నంత వరకు ఒక్క చుక్క నీటి బొట్టును, తెలంగాణ రాష్ట్ర హక్కులను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి, నిజాయితీ ఉందన్నారు. ఈ ప్రభుత్వం తల తాకట్టు పెట్టైనా పేదలకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తామన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని మరో మూడు విడతలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. ఇండ్లు రాని వారు ఎవరూ నిరుత్సాహ పడవలసిన అవసరం లేదన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ ఎక్విప్‌మెంట్ పై శ్రద్ధ పెట్టాలి



హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్): భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలు కొనుగోలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ మెయింటనన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆదేశించారు. హాస్పిటల్లో మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోళ్లపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఇందుకోసం ఏర్పాటు చేయాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు. రాష్ట్రస్థాయిలో టీజీఎంఎస్ఐడీసీ హెడ్ ఆఫీసులో ఐదుగురు బయోమెడికల్ ఇంజనీర్లతో కూడిన సెంట్రల్ మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీజీఎంఎస్ఐడీసీలో ఎక్విప్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్‌గా సీనియర్ బయోమెడికల్ ఇంజనీర్‌ను నియమించాలని సూచించారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సబ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, అవసరాన్ని బట్టి ప్రతి సబ్ యూనిట్‌లో ఒకరిద్దరు బయోమెడికల్ ఇంజనీర్లను నియమించాలని ఆదేశించారు. ఎక్విప్‌మెంట్ మెయింటనన్స్ విషయంలో హాస్పిటల్‌లో పనిచేసే టెక్నీషియన్లకు, ఎలక్ట్రీషన్లకు బేసిక్ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు. మిషన్ రిపేర్ వచ్చిన గంటలోపల హాస్పిటల్ సూపరింటెండెంట్ సబ్ యూనిట్‌కు, హెడ్ ఆఫీస్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సూపరింటెండెంట్ నుంచి సమాచారం వచ్చిన 6 గంటలలోపల బయోమెడికల్ ఇంజనీర్ ఆ హాస్పిటల్‌ను సందర్శించి, సమస్య ఏంటో గుర్తించాలన్నారు. మైనర్ రిపేర్లు ఉంటే హాస్పిటల్ స్థాయిలో ఒక్కరోజులోనే ఆ సమస్యను పరిష్కరించే విధంగా కొత్త సిస్టమ్ ఉండాలని మంత్రి ఆదేశించారు. మేజర్ రిపేర్లు ఉంటే మూడు రోజుల లోపల ఆ సమస్యను పరిష్కరించి, యంత్రాన్ని వర్కింగ్ కండీషన్‌లోకి తీసుకురావాలన్నారు. ఒకవేళ ఏవైనా స్పేర్ పార్ట్స్ అవసరమైతే, వెంటనే సంబంధిత ఎక్విప్‌మెంట్ సప్లయర్‌కు సమాచారం ఇచ్చి దాన్ని రిపేర్ చేయించాలన్నారు. ఎక్విప్‌మెంట్ పూర్తిగా ఉపయోగంలో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత హాస్పిటల్ సూపరింటెండెంట్లదేనన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. హాస్పిటల్ స్థాయిని బట్టి, ఏ హాస్పిటల్‌లో ఏయే ఎక్విప్‌మెంట్ ఉండాలో ఒక స్టాండర్డ్ లిస్ట్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, డీఎంఈ నరేంద్ర కుమార్, వీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ సభ్యులుగా కమిటీని నియమించారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా అన్ని హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## కృష్ణా నదికి పోటెత్తిన వరద

మొదటి పేజీ తరువాయి

వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం జలాశయం ఇప్పటికే నిండుకుండలా మారిపోయింది. అలాగే ఆల్మట్టి ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు వస్తుంది. సోమవారం ఉదయం నాటికి జూరాల నుంచి 1.98 లక్షల క్యూసెక్కుల వరద జలాలు శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటిమట్టం 880.40 అడుగులకు చేరింది. ఇది ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం అయిన 885 అడుగులకు కేవలం 5 అడుగులు తక్కువగా ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు గేట్లను ఎత్తేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది ఈ మేరకు శ్రీశైలం డ్యామ్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. భారీగా వరద వస్తుండటంతో ఈరోజు సాయంత్రం - రేపు ఉదయం గేట్లు ఎత్తేందుకు సిద్ధం అయ్యారు. ఇందులో భాగంగా జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడికి ఆహ్వానం పంపారు. మంత్రి నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే గేట్లను ఎత్తే అవకాశం ఉంది.

## గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంపై హైకోర్టులో కొనసాగిన విచారణ

మొదటి పేజీ తరువాయి

కొనసాగింది. 2024 అక్టోబర్ 21 నుండి 27 వరకు నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్ల వాల్యుయేషన్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున న్యాయవాది విద్యా సాగర్ రావు ప్రధానంగా మూడు అంశాలను లేవనెత్తారు:

1. హాల్ టికెట్ నంబర్లు ప్రిలిమ్స్, మెయిన్స్ దశల మధ్య మార్చడం ద్వారా పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు జరిగాయనడం.
2. అర్హత లేని డిగ్రీ కాలేజీ లెక్చరర్లను వాల్యుయేషన్ నిపుణులుగా నియమించడం, ఒక్కో పేపర్‌ను కేవలం ఐదు నిమిషాల్లో మూల్యాంకనం చేయమని సూచించడం.
3. తెలుగు మాధ్యమంలో జవాబు పత్రాలు రాసిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందనడం.

ఈ అంశాల ఆధారంగా, పిటిషనర్లు మెయిన్స్ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయడం లేదా పరీక్ష రద్దు చేసి తిరిగి నిర్వహించాలని కోర్టును కోరారు. అయితే, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరపు న్యాయవాది ఎస్. నిరంజన్ రెడ్డి ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. పరీక్ష నిర్వహణ సరిగ్గా, పారదర్శకంగా జరిగిందని, హాల్ టికెట్ నంబర్లలో వైవిధ్యాలు సాధారణమని, వాల్యుయేషన్ నిపుణులు అర్హులైన వారేనని వాదించారు. కొందరు అభ్యర్థులు మార్కులు మార్చడానికి ఫోర్జరీకి పాల్పడగా వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జస్టిస్ నమవరపు రాజేశ్వర రావు నేతృత్వంలోని సింగిల్ జడ్జి బెంచ్ ఈ పిటిషన్లపై విచారిస్తూ వాదనలను త్వరగా పూర్తి చేయాలని, ఇప్పటికే చేసిన వాదనలను రిపీట్ చేయవద్దని, కొత్త అంశాలను మాత్రమే సమర్పించాలని ఆదేశించింది. వాదనలు పూర్తి కాకపోతే రాతపూర్వకంగా సమర్పించాలని కోర్టు సూచించింది. ఈ విచారణలో గత ఏప్రిల్ 17న, కోర్టు నియామక పత్రాల జారీని తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే సర్టిఫికేట్ ధృవీకరణ ప్రక్రియ కొనసాగనివ్వాలని ఆదేశించింది. టీజీపీఎస్సీ ఈ ఆదేశాన్ని సవాలు చేస్తూ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేసింది. గతవారంలో వరుసగా నాలుగు రోజులు ఈ కేసులో వాదనలు జరగగా సోమవారం కూడా కొనసాగాయి. అయితే కోర్టు తీర్పు ఏ విధంగా వస్తుందోనని అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

## రేవంత్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలపై హైకోర్ట్ లో విచారణ

హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్): గతేదాది జరిగిన లోక్ సభ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి తమపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని, అందులో నిజం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయనపై పరువునష్టం దావా వేశారు. రేవంత్ చేసిన వ్యాఖ్యల వల్ల బీజేపీ దెబ్బ తినిందని, ప్రజల్లో అపోహలు కలిగేలా ఉన్నాయని ఫిర్యాదులో తెలిపారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పేర్కొంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం హైకోర్టు విచారణ చేయగా ఇరు పక్షాల వాదనలు పూర్తయ్యాయి. దాంతో న్యాయమూర్తి తీర్పు రిజర్వ్ చేశారు.

## సిద్దిపేటలో పందులను తరిమేశారు



మొదటి పేజీ తరువాయి

కర్రుకాల్చి వాత పెట్టేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని తెలిపారు. ఆయన గురించి చెప్పాలి అంటే ఊర్లల్లో జనం ముందు మైకులు పెడితే ఆయన గురించి బాగా తెలుస్తోందని, ప్రజలే రేవంత్ ఏంటో చెబుతున్నారని అన్నారు. సీఎం స్థాయిలో ఉండి చిల్లర మాటలు మాట్లాడే వ్యక్తిని ఈయననే చూస్తున్నామని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతగాక నాలుగు భూతులు మాట్లాడి 100 సీట్లు వస్తాయని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 100 కాదు ప్రజలు తరిమివేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఫైర్ అయ్యారు. ప్రశ్నిస్తున్న వారిని అరెస్టులు చేయకుండా, తెలంగాణ ప్రజలను అవమానించకుండా ఉంటే మంచిదని హితవు పలికారు. మరో మూడున్నారేళ్లు అధికారం ఉన్నప్పటికీ, ప్రతిపక్షంలోకి అధికార పార్టీ కార్యకర్తలు, నాయకులు వచ్చి చేరడం అంటే కాంగ్రెస్ మీద ఎంత విరక్తి వచ్చిందో తెలుస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## మహిళా స్వయం సహాయక బృందాలకు తీపి కబురు

హైదరాబాద్, జులై 07 (తీన్మార్ న్యూస్): మహిళా స్వయం సహాయక బృందాల్లోని సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ మేరకు ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగిస్తున్నట్లుగా ప్రకటించింది. స్త్రీ నిధి ద్వారా బీమా పథకాన్ని అమలు చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వుల చేశారు. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మహిళా స్వయం సహాయక బృందాలకు ప్రమాద బీమా అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రమాదవశాత్తు ఎవరైన SHG సభ్యులు మరణిస్తే వారికి రూ.10 లక్షల బీమా వర్తిస్తుంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 409 మందికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు, ప్రమాద బీమా పొందేందుకు మహిళలు స్వయం సహాయక బృందాల్లో స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు పొడగిస్తూ ప్రభుత్వం తాజాగా జీవోను జారీ చేసింది.

## జనాభా లెక్కల వేళ స్వీయ గణన కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్

మొదటి పేజీ తరువాయి

సేకరిస్తారని చెప్పారు. డేటా సేకరణ కోసం ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లు వారి స్వంత మొబైల్ పరికరాలను ఉపయోగిస్తారని ఇది జోడించింది. జనాభా లెక్కలు - 2027 కోసం గెజిట్ నోటిఫికేషన్ గత నెలలో జారీ చేయబడింది మరియు అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు తమ రాష్ట్ర గెజిట్‌లో ఉద్దేశ్య నోటిఫికేషన్‌ను తిరిగి ప్రచురించాలని మరియు జనాభా లెక్కల కోసం నోడల్ అధికారులను కూడా నియమించాలని కోరారు. జనాభా లెక్కింపు రెండు దశల్లో నిర్వహించబడుతుంది. మొదటి దశలో, గృహాల జాబితా మరియు గృహ గణన ఏప్రిల్ 2026 నుండి ప్రారంభమవుతాయి, రెండవ దశలో జనాభా గణన నిర్వహించబడుతుంది.

# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి

## గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్లు



హనుమకొండ జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎన్ఐటి కి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ ఎన్ఐటీకి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన వారిలో వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సూబుది, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవీ. శ్రీనివాస్ రావు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం




వెంకటాపూర్, జూలై 07 (తీన్మార్ న్యూస్): ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు దోమ్మటి రమేష్ మాదిగ అధ్యక్షతన జరగగా ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ వెంకటాపూర్ మండల ఇంచార్జ్ కల్లె పెల్లి రమేష్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిపెట్టిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ లోని 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం పంచాలని డిమాండ్తో మందకృష్ణ మాదిగ 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన దండోరా ఉద్యమం జిల్లాలు, మండలాలు, రాష్ట్రాలు దాటి భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీలను ఏ బి సి డి లు గా వర్గీకరించుకోవచ్చని సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర షూట్ తీర్పు ప్రకారం రాష్ట్రంలోని రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏబిసిడి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. ఈ వర్గీకరణ పోరాటం గతం 31 సంవత్సరంగా జాతి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం పోరాడుతూ సమాజంలోని అన్ని వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కుతుంది ఉదాహరణకు వికలాంగుల పెన్షన్లు, వృద్ధుల వితంతుల పెన్షన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు రేషన్ కోట పెంపుదల, ఇతర అనేక డిమాండ్లు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి సాధించిన విజయాలని ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల ఇంచార్జ్ కల్లె పెల్లి రమేష్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో జరిగిన 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన పెద్దలకు శాలువాలు ద్వారా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు కుల సంఘ నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు బానోత్ యోగి పాల్గొండ రమేష్ దేశిని మహేందర్ గడ్డమీది భాస్కర్ బోడ తులసమ్మ గడ్డమీది రాజమౌళి మామిడి సురేష్ మైస సంపత్ వేల్పు అనిల్ బోడ రాజమౌళి కాలేసి బోమ్మడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య కార్యకలాపాలు చేపట్టాలి



జనగామ జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): సోమవారం పలు అభివృద్ధి కార్యకలాపాలపై కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ కుటుంబ లబ్ది పథకం (%చీఖీదీూ%) ప్రగతి సాధించాలన్నారు. ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో మహిళ సమాఖ్య సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కళాజాతను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అందజేస్తున్న ఇసుక జి.పి.ఎస్. సిస్టం ద్వారా నేరుగా లబ్ధిదారుడికే అందచేయాలని తెలియజేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ను వెంటనే ప్రారంభించి ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. 100% ఫిట్టింగ్ లక్ష్యాలను సాధించాలన్నారు. వన మహోత్సవములో మొక్కలు నాటేందుకు వి.ఐ.పి. పర్యటనలకు ప్రాంతాలను గుర్తించి సిద్ధంగా పెట్టుకోవాలని, అదేవిధంగా స్కూలు, అంగన్వాడి, పీహెచ్సీ లలో మొక్కలను విస్తృతంగా నాటించాలన్నారు. అదేవిధంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను నిర్వహించి సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అధికారులు కార్యాలయ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**కలెక్టర్లు, వైద్య అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశం**




హనుమకొండ జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. ఇందులో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు పీఎంఎస్ఎస్వై , పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 204979 మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, అందులో 5389మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని, ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ.20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు. ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంతో ఉపాధి కల్పన, సంపద సృష్టి

**ఆర్థిక స్వాలంబన వైపు మహిళల అడుగులు**

**ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




జనగామ జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత.. మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లా లో ఘనంగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి జిల్లా స్థాయిలో సోమవారం కలెక్టరెట్ లో ఏర్పాటుచేసిన జిల్లా సమైక్య సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ హాజరై విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారతపరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయాడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించదన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ది పొందిన మహిళ లను ఆదర్శం గా తీసుకోని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ ఉద్దేశ్యం తోనే జరగనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా జరగాలన్నారు. ఇందుకోసం ఈరోజు జిల్లా జిల్లాస్థాయిలో 8వ తేదీన మండల స్థాయిలో 9వ తేదీన గ్రామస్థాయిలో సమావేశాలను ఏర్పరిచి సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 10 నుండి 16 వ తేదీ వరకు జరిగే ఈ సంబరాల్లో నియోజకవర్గల వారీగా వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమా కి సంబందించిన చెక్కుల పంపిణి, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సంబరాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ది పొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని స్వయం సహాయక సభ్యులు ఆదర్శంగా తీసుకోని ఆర్థిక స్వాలాంబన వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఏ నూరుద్దీన్, డి పి ఎమ్ లు, ఏ పి ఎమ్ లు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు అవుతుంది

**తెలియజేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు) రోహిత్ సింగ్ (రెవెన్యూ) లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల వద్ద నుండి (58) దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన యంగలి నగేష్ తాను దివ్యాంగుడు నని, ఉండడానికి ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ ఇంటర్నెట్ సెంటర్ తో ఉపాధి పొందుతున్నానని, తనకు ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరగా తప్పనిసరిగా అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థులు అధ్యక్షులు పి. లవ కుమార్, జిల్లా సెక్రెటరీ డి. సుమ తమ దరఖాస్తు అందిస్తూ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయించాలని గురుకులాల్లో దోమతెరలు బెడ్ షీట్స్ అందించాలని విజ్ఞప్తిని అందజేశారు. రఘునాథ్ పల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన దేవేందర్ తన దరఖాస్తు అందిస్తూ తన తండ్రి ముడావత్ లింబ సర్వే నెంబర్ 310 లో 2008 సంవత్సరంలో సర్పంచ్ అనుమతి పొంది ఇంటిని నిర్మించుకోవడం జరిగిందని అట్టి అనుమతి ధ్రువీకరణ పత్రం మంజూరు చేసి ఇంటి నెంబరు ఇప్పించాలని దరఖాస్తు అందించారు. బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట కు చెందిన జిల్లా విజయలక్ష్మి తన దరఖాస్తు అందిస్తూ పాత హరిజనవాడలో సర్వే నెంబర్ 403/82, 404/82, లలో సొంత స్థలంలో గంధ మల్ల ఇస్తారి ఆక్రమించి రేకుల షెడ్డు ను అక్రమంగా నిర్మిస్తున్నారని తగిన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంత నాయక్, డి ఆర్ డి ఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు కొన్ని.**

కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన గోళ్ల రాహుల్ తాను శారీరక వికలాంగుడనని 2020 సంవత్సరం లో డిగ్రీ పూర్తి చేసి ఉన్నప్పటికీ ఉపాధి అవకాశాలు లేక కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నదని తన పరిస్థితిని అర్థం చేసుకొని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు. ఇల్లందుకు చెందిన బైరి అనసూర్య తన ఇల్లు శిథిలావస్థలో ఉన్నదని, ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేసిన ఇల్లును తనకు 60 సంవత్సరాలు అని రద్దు చేశారని, తన స్థానంలో తన కుమారుడికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ పి డి కి ఎండార్స్ చేశారు. పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆంబోజు వెంకటేశ్వర్లు గృహ జ్యోతి పథకం క్రింద ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకొన్నానని కానీ ఇంతవరకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదని తనకు గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు జీరో బిల్లు వర్తింప చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం విద్యుత్ శాఖ ఎస్ఈకి ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన వంక లక్ష్మయ్య గ్రామపంచాయతీలో సర్వే నంబర్ 97/అ6 లో తనకున్న 1:20 కుంటలలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నానని సదరు భూమిలో కొంత భాగం ఇతరులు ఆక్రమించుకొని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అట్టి భూమిని సర్వే చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ కి ఎండార్స్ చేశారు. మణుగూరుకు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారం మని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఓఎస్ ఈ సెక్షన్ పర్యవేక్షులకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

**విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం**

**లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు**

**కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం**

**జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం**

**ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు**

**గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ

చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,

ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

# మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయంలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు. ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# మృతిరాలి కుటుంబానికి చల్లా పరామర్శ



పరకాల, జూలై 07 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు చేరుపెల్లి శంకర్ తల్లి చేరుపెల్లి శంకరమ్మ మరణించగా ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీదారులు నర్సరీ చట్టం తప్పనిసరిగా పాటించవలసిందే

మహబూబాబాద్ జిల్లా, జులై 07 (తీన్మార్ న్యూస్): సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని పలు మిరప, కూరగాయల నర్సరీలను జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న సందర్శించి నియమ నిబంధనల ప్రకారం నర్సరీలను నిర్వహించాలని సూచించారు. నర్సరీలలో పలు మలైన యాజమాన్య పద్దతులు, సూచనలు, మరియు నర్సరీ నియమ నిబంధనలు పాటించాలి. ౹రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలి. నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి. ఆరుబయట (ఓపెన్ ఫీల్డ్స్ లో) నారును పెంచవద్దు. నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై నకిలీ విత్తనాలు, నారు పోసిన వారి పై %్రణ ాూష్% పెట్టి జైలుకు పంపబడును, జరిమానా కూడా విధించబడును. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి. ఈ కార్యక్రమంలో నర్సరీదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**అధికారులు ఖాదీ వస్త్రాలు ధరించి హాజరుకావ్వాలి**



వరంగల్ జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 78 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 37, కలెక్టరేట్ కు 6, జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 29 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**ఖాదీ కార్మికుల ప్రోత్సాహించుటకు**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవన భృతి పెంపొందించుటకై స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు ఆయా స్టాల్స్ సందర్శించి వస్తు సామాగ్రి, తినుబండారాలను కొనుగోలు చేసినచో స్వయం సహాయక సంఘాలను ప్రోత్సాహం కల్పించివచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

**(డీట్) గోడ పత్రి ఆవిష్కరణ**

జియం ఇండస్ట్రియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేయింజ్ తెలంగాణ (డీట్) గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చే ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మరియు నైపుణ్యం కలిగిన వ్యక్తులకు శుభవార్తగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగలు పొందడానికి వీలుగా ఉచిత నమోదు చేసుకోవాలని నమోదుకై గోడ పత్రికలో సూచించిన స్కానర్ తో మొబైల్ ద్వారా స్కాన్ చేసి బయోడేటా నమోదు చేసినట్లయితే ప్రవేటు ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం శుభాష్ నగర్ సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు

మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర్ణయించారని తెలిపారు. మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ఫ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ



మహబూబాబాద్ జిల్లా, జూలై 07 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ నేతృత్వంలో మరిపెడ బంగ్లాలోని రవి బాబు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఆంటీ బయాటికులు, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేస్తూ రవి బాబు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్ర నిర్వాహకులు కేవలము ప్రథమ చికిత్స ను మాత్రమే చేయాలని, యాంటీ బయాటిక్ ఇంజెక్షన్లు, మాత్రలు ఇవ్వరాదని, ఐ వి ఫ్లూయిడ్స్ పెట్టరాదని, పేరు ముందు డాక్టర్ అని రాసుకో రాదని, అర్హత కి మించి వైద్యం చేయరాదని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడించిన పిడిఎస్యు రాష్ట్ర కార్యవర్గం

**స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను మానుకోవాలి**

**పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి**

**అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలి**



తెలంగాణ బ్యూరో, జూలై 07 (తీన్మార్ న్యూస్): పిడిఎస్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి అన్ని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు పి డి ఎస్ యు నాయకులు ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీలలో డొనేషన్ పేరిట ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థుల నుండి ఎక్కువ మొత్తము ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు రక్తం తాగుతున్నారని తక్షణమే డొనేషన్ పేరు మీద జరుగుతున్న దోపిడీని అరికట్టాలని వర్షపుతాను డిమాండ్ చేశారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఈ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయడం లేదని పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం ఈ ప్రభుత్వాలకు తగదని పేద విద్యార్థులు పైతరగతిలకు వెళ్లడానికి కాలేజీలకి సర్టిఫికెట్ కోసం వెళితే ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజు కట్టమని పీడిస్తున్నారు ఇందువలన ఫీజు కట్టలేని పేద విద్యార్థులు తక్కువ స్థాయి చదువులకే పరిమితమై విద్యకు దూరమైతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్నదని తన వైఖరిని మార్చుకొని తక్షణమే పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పి డి ఎస్ యూ అలుపెరగని ఉద్యమాలకు పందుకుంటుందని ఏ విద్యార్థులైతే బి ఆర్ ఎస్ ను గద్దదింపారు ఆ విద్యార్థులే మీ పతనానికి పూనుకుంటారని హెచ్చరిస్తున్నాం అన్నారు.

# అబద్ధాలతో సీఎం కాలక్షేపం

- గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సీఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**హైదరాబాద్, జూలై 7 :** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ? కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

# నీ కొడుకు తలరాత ఇలానే రాస్తావా?

- సూసైడ్ నోట్ లో భగవంతుడిని ప్రశ్నించిన యువకుడు
- నా శరీరాన్ని కాశీలో దహనం చేయండి
- వేములవాడ పట్టణంలో ఓ యువకుడి బలవన్మరణం






**సిరిసిల్ల, జూలై 7: రాజన్న** సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్(23) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని ప్రశ్నిస్తూ వ్రాసిన వాక్యం, నోటులోని కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మాటలు అతని జీవితంలోని నొప్పిని, అసహనాన్ని చాటిచెప్పుతున్నాయి. నా కలలు కూలిపోయాయి...అని.. ఆత్మహత్యా లేఖలో రోహిత్ పేర్కొన్నాడు.. జీవితం పట్ల గల ఆశలు తారుమారైనట్టు- తాను చెబుతున్నాడు. తాను పలు ప్రయత్నాలు చేసినా జీవితం విజయవంతంగా సాగలేదని, జీవించడానికంటే చనిపోవడమే తక్కువ నొప్పిగా అనిపిస్తోందని రాసుకున్నాడు. సూసైడ్ నోట్ చివర్లో తన తుది కోరికను కూడా వ్యక్తం చేశాడు. తన మృతదేహాన్ని వారణాసి (కాశీ) ఘాట్‌లలో దహనం చేయాలని కోరుకున్నాడు. ఈ వాక్యం అతని ఆధ్యాత్మికత, అంతిమ శరణాగతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇక.. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత కారణాలతో తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నప్పటికీ, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వేములవాడలోని యువతలో తీవ్ర కలకలాన్ని రేపింది. ఒక విద్యావంతుడు యువకుడు ఈ స్థాయిలో మానసికంగా విసిగిపోవడం చర్చనీయాంశమైంది. మానసిక ఆరోగ్యంపై సమాజం ఇంకా స్పష్టమైన చైతన్యం కలిగి ఉండాలన్న అవసరం స్పష్టమవుతోంది.

# చిన్నమ్మనే చిదిమేసింది..

కోరుట్ల హత్యను ఛేదించిన పోలీసులు



**జగిత్యాల, జూలై 7 :** జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమా÷-చినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున 4 గంటల వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిన్నారిని ఆమె చిన్నమ్మే హత్య చేసినట్లు నిర్ధరించారు.



# తెలంగాణ కేసీఆర్ జాగీరా

ఎందుకీ అహంకారం ● మీడియాపై దాడి చేస్తే సహించం

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**జగిత్యాల, జూలై 7:** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

**నిజామాబాద్, జూలై 7:** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# యువతిని చంపి యువకుడి ఆత్మహత్యాయత్నం

ఆస్పత్రిలో చావుబతుకులు మధ్య యువకుడు

**హైదరాబాద్, జూలై 7:** ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనను దూరంగా పెడుతోందన్న కోపంతో యువతిని ప్రేమికుడు కత్తితో దారుణంగా హత్యచేశాడు. అనంతరం తనూ కత్తితో కోసుకున్నాడు. ఈ ఘటనలో యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చాడు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడలోని ప్రైవేటు- ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీ-మ్ సాయంతో వివరాలు సేకరించారు. యువతిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

**మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన**

**అవశేషాలను జల్లెడపట్టి డీఎన్ఏ టెస్టుకు పంపిని అధికారులు**

**నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన**



**సంగారెడ్డి, జూలై 7:** పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎన్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.



# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

**రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి**

**డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు**

**లక్నో, జూలై 7:** ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ – గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి. ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

**బ్రిక్స్ దేశాలపై అదనంగా పదిశాతం విధింపు**



**వాషింగ్టన్, జూలై 7:** వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు అని ట్రంప్ స్పష్టంచేశారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలతో జతకట్టే దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధించనున్నట్లు- ట్రంప్ ప్రకటించాడు. అమెరికన్ వ్యతిరేక విధానాలతో జతకట్టే ఏ దేశానికైనా అదనంగా 10శాతం సుంకం విధించబడుతుంది. ఈ విధానానికి ఎటువంటి మినహాయింపులు ఉండవని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్న ట్రంప్ అమెరికన్ వ్యతిరేక విధానాలు ఏమిటన్నవి వివరించలేదు. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలు 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో దాని సభ్యులు, భాగస్వాములు మరియు అవుట్‌రీచ్ ఆహ్వానితులు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచక్షణారహిత దిగుమతి సుంకాలను బ్రిక్స్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ కూటమి 2009లో జరిగిన దాని మొదటి శిఖరాగ్ర సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారతదేశం మరియు చైనాలున్నాయి. తరువాత ఈ కూటమి దక్షిణాఫ్రికాను చేర్చుకుంది. గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియాలను సభ్యులుగా చేర్చింది. బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించి నట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రపంచ దేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు- తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు- వెల్లడించారు. మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది. ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య ఒప్పందాలను నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందువల్ల కొత్త టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ వెల్లడించారు.

# మంచీ చెడుల విశ్లేషణ!

తిరుమల, జూలై 7: జీవితం అంటేనే మంచిచెడుల కలయిక. మంచిని ఎంచుకుంటే సుఖయంగా, చెడును ఆచరిస్తే కష్టాలమయంగా మారుతుంది. దీనికి ఎవరినో అడగాల్సిన పనిలేదు. మన మనసే ఏది మంచో ఏది చెడో ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటుంది. మనుషుల్లో మనకు ఇద్దరు కనిపిస్తారు. ఒక్క మనిషిలో ఇద్దరా... ఎలా? అవును. ఆ ఇద్దరిలో ఒకడు మంచివైపు లాగుతుంటాడు. మరొకడు చెడువైపు లాగుతుంటాడు. ఆ ఇద్దరు మనుషులకు ప్రతీకలే ఈ మంచి, చెడులు. మనిషి జ్ఞానాన్ని ఆర్జించినప్పుడు, మనసులోని చెడును బయటికి తరిమేసే అవకాశం కలుగుతుంది. అజ్ఞాని అయినవాడి ప్రవృత్తి ద్వంద్వంగా కొనసాగుతుంటుంది. అతడి ఆలోచనా విధానం అస్తవ్యస్తంగా ఉంటుంది. పరిణతి పొందని మనసు ఏదో ఆలోచిస్తూంటుంది. పైకి మాట తీరు మరోలా ఉంటుంది. ఆంతర్యంలోని ఆలోచనకు, మాటకు పొంతన ఉండదు. పైకి అతి వినయం చూపించేవాడి లోపల ధూర్తుడు తిష్ఠవేసుక్కూర్చుంటాడు. కామ క్రోధాల్లో ఏదో ఒకటి అతణ్ని ఆడిస్తూనే ఉంటుంది. అటువంటి వాణ్ని లోకం ఓసారి నమ్మినా రెండోసారి నమ్మదు. అందువల్ల మంచీ చెడులను మనమే విశ్లేషించుకునే అవకాశం భగవంతుడు ఇచ్చాడు. దానిని తర్కించుకునే అవసరం ఉంది. అప్పుడే మంచివైపు అడుగువేయ గలుగుతాం.

# జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

**పర్యాటక ప్రభావశీలుల జాబితాలో ఎంపిక**

**ఆర్‌టిఐ ద్వారా బయటపడ్డ నిజం**




**తిరువనంతపురం,జూలై 7:** పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లు-గా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు-గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లు-గా గుర్తించారు. పాకిస్థాన్ అధికారులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరిగినట్లుగా కనిపెట్టారు. అంతేకాకుండా వాళ్ల మద్దతుతో మూడు సార్లు పాకిస్థాన్‌ను కూడా చుట్టివచ్చింది. అక్కడ ప్రత్యేక ఏర్పాటు- కూడా చేశారు. ఇక తాజాగా ఆమెకు సంబంధించిన వార్త కలకలం రేపుతోంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కేరళ ప్రభుత్వం 41 మంది ఇన్‌ఫ్లుయెన్సర్లను నియమించుకుంది. అందులో జ్యోతి మల్హోత్రాను కూడా ఎంపిక చేసి ఆమెకు ట్రావెల్, భోజన వసతులు కల్పించింది. వీడియోలు తీసుకునేందుకు ఆమెకు ప్రత్యేక మనుషులను కూడా ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయం వెలుగులోకి వచ్చింది.తాజాగా ఈ వ్యవహారంపై రచ్చ రేపుతోంది. ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. పరిశీలన లేకుండా ఒక విదేశీ గూఢచారిని ఎలా నియమించుకుంటారని ఆరోపించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలపై కేరళ పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ స్పందించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇతర ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు- జ్యోతిని కూడా ఆహ్వానించినట్లు- చెప్పారు. ఇది కేరళ పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే చేసిన ప్రయత్నమన్నారు. మంచి ఉద్దేశంతో చేసిన కార్యక్రమమని.. కానీ ఆమె గూఢచారి అని ముందుగా తెలుసుకోవడం ఎవరికీ సాధ్యపడదన్నారు.జ్యోతి మల్హోత్రా... కేరళలో కొచ్చి, కన్నూర్, కోజికోడ్, అలప్పుజ, మున్నార్, తిరువనంతపురం ప్రాంతాలను సందర్శించింది. ఈ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్‌తో పాటు- పలు సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫారాల్లో షేర్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే నెలలో ఆమెను అరెస్టు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందు జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌ను సందర్శించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది.

# దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

**దలైలామా 90వ పుట్టిన రోజు వేడుకలు**

**ప్రధాని శుభాకాంక్షలపై చైనా అభ్యంతరం**



**న్యూఢిల్లీ, జూలై 7:** దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ, దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞానపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని తెలిపారు. పార్లమెంటు- ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్టు- చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఇదిలావుంటే భారత్-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరగ్గా.. ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూదిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

**గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు.. మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు**

**కరీంనగర్, జూలై 7:** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యకర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పల్గొన్నారు.

# టీమిండియా సమష్టి విజయం

మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత శుభ్‌మన్ గిల్, జట్టుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. దీనికి తోడు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ లో జస్ప్రీత్ బుమ్రా కూడా ఆడలేదు. ఆ తర్వాత భారత్ బౌలింగ్‌పై అనేక ప్రశ్నలు తలెత్తాయి. వారు 20 వికెట్లు తీసుకోగలరా అని చాలా మందికి అనుమానం. కానీ ఆ అనుమానాలు తప్పని ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ నిరూపించారు. అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ఓడించారు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇది టీమ్ ఇండియాకు తొలి విజయం. ఈ విజయం టీమిండియా సమష్టి విజయంగా చెప్పాలి. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఆకట్టుకున్నాడు. తన క్లాస్ బ్యాటింగ్‌తో మనస్సులు గెలుచుకున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) సాధించిన తర్వాత, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే జోరు కొనసాగించాడు. సెంచరీ (161)తో దుమ్మురేపాడు. ఒక టెస్ట్‌లో అత్యధిక పరుగులు (430) చేసిన మొదటి భారతీయుడు, ప్రపంచంలోనే రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ కోసం గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.మొదటి ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఆకాష్ దీప్ వరుసగా 2 వికెట్లు తీసి ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఆ తర్వాత మహ్మద్ సిరాజ్ కూడా సత్తా చాటాడు. సిరాజ్ లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పని పట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు, ఆకాష్ దీప్ 4 వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఇది విజయానికి ప్రధాన కారణం. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ 6 వికెట్లు తీసి మ్యాచ్‌లో తన 10 వికెట్లు పూర్తి చేశాడు. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఒక్కొక్క వికెట్ తీశారు. మొదటి టెస్ట్‌లో భారత్ ఓడిపోవడానికి ఒక కారణం పేలవమైన ఫీల్డింగ్. ఆటగాళ్ళు 8 క్యాచ్‌లు వదిలేశారు, రెండో టెస్ట్‌లో మాత్రం టీమిండియా తప్పులకు అవకాశం ఇవ్వలేదు. ఫీల్టింగ్‌లో పురోగతి కనిపించింది. పరుగులు ఆపడం నుంచి స్లిప్‌లో మంచి క్యాచ్‌లు పట్టడం వరకు అన్నింటా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ టెస్ట్‌లో మంచి ఫీల్డింగ్ కూడా విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.మొదటి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో భారతదేశం లోయర్ ఆర్డర్ పేలవంగా బ్యాటింగ్ చేసింది. కనీసం పోరాడకుండానే బ్యాట్‌లు ఎత్తేశారు. దీంతో ఇన్నింగ్స్ పేకమేడలా కూలిపోయాయి. ఇది మొదటి టెస్టు ఓటమికి ఒక కారణంగా మారింది. టాప్ ఆర్డర్ బాగా రాణించినప్పటికీ కనీసం వంద పరుగులు కూడా లోయర్ ఆర్డర్ చేయకపోవడం నిరాశ పరిచింది. కానీ రెండో టెస్ట్



మొదటి ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) ముఖ్యమైన పాత్ర పోషించారు. మంచి ఇన్నింగ్స్ ఆడి జట్టు భారీ స్కోర్(587)చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా జడేజా 69 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు.రెండు ఇన్నింగ్స్‌లలో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ఫ్లాప్ అయ్యారు. పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ పరుగులు చేయడంలో వారు ఫెయిల్ అయ్యారు. బౌలర్లకు అంతగా సహకరించని పిచ్‌లోకూడా భారత్ బౌలర్లు అద్భుమతైన బంతులు వేశారు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌ను బోల్తా కొట్టించారు. టాప్ 4 బ్యాట్స్‌మెన్ గురించి మాట్లాడితే, జాక్ క్రాలీ (19), బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0), జో రూట్ (22) మంచి ప్రారంభం ఇవ్వలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో క్రాలీ (0), డకెట్ (25), పోప్ (24), రూట్ (6) త్వరగానే పెవిలియన్‌కు చేరుకున్నారు.

**58 ఏళ్ల రికార్డును చెరిపేసిన టీమిండియా**

తొలి టెస్టు మ్యాచ్‌ను కోల్పోయిన భారత క్రికెట్ జట్టు రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. భారీ స్కోర్ చేసిన టీమిండియా ప్రత్యర్థిని దీటుగా ఎదుర్కొని అతి తక్కువ స్కోర్‌కు పరిమితం చేసి భారీ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో 58 ఏళ్ల రికార్డును శుభమన్ గిల్ జట్టు తిరగరాసింది. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 336 పరుగుల తేడాతో టీమిండియా చారిత్రక విజయం సాధించింది. చివరి రోజు వరకు సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా రాణించి ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం అందుకుంది. యువ కెప్టెన్ శుభమన్ గిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రికార్డు విజయం సాధించిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. మూడో టెస్ట్ జూలై 10వ తేదీ నుంచి లార్డ్స్ మైదానంలో జరుగనుంది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆదివారం 72/3 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ పోరాడలేకపోయింది. 271 పరుగుల వద్ద ఆలౌటైంది. బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్‌దీప్ (21.2-2-99-6) సంచలన ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు మైదానంలో నిలబడలేకపోయారు. తొలిసారి ఐదు వికెట్లు తీసి ఆకాశ్‌దీప్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన ఆకాశ్‌దీప్ రెండో టెస్టులో మొత్తంగా 10 వికెట్లు తీయడం విశేషం. మిగతా బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలా ఒక్కో వికెట్ తీశారు. ఆఖరి రోజు మ్యాచ్‌ను డ్రాగా చేసుకోవాలని జేమీ స్మిత్ (88) తీవ్రంగా ప్రయత్నించినా అతడి ప్రయత్నాలు విఫలమయ్యాయి.’

## ఐసీసీ కొత్త సీఈఓగా సంజోగ్ గుప్తా



అంతర్జాతీయ క్రికెట్ మండలిసంజోగ్ గుప్తాను తమ కొత్త సీఈఓగా నియమించింది. సోమవారం ఆయన దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఐసీసీ హిస్టరీలో ఈ పదవిని చేపట్టిన ఏడో వ్యక్తిగా ఆయన నిలిచారు. సంజోగ్ గుప్తా ఇంతకు ముందు జియోస్టార్ స్పోర్ట్స్, లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగం సీఈఓగా ఉన్నారు. ఈ కీలక పరిణామంలో ఐసీసీ సంజోగ్‌ను తమ వైపునకు తిప్పుకుంది. ఐసీసీకి ఏడవ సీఈఓగా సంజోగ్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆస్ట్రేలియాకు చెందిన జెఫ్ అలార్డైస్ నాలుగేళ్లు సీఈఓగా పనిచేశారు. జనవరిలో అతను రాజీనామా చేసిన తర్వాత ఆ పదవి ఖాళీగా ఉంది.ఐసీసీ సీఈఓ స్థానం కోసం 25 దేశాల నుండి 2,500 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఐసీసీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజా నేతృత్వంలోని నామినేషన్స్ కమిటీ 12 మంది అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆ తర్వాత సీఈఓ స్థానానికి సంజోగ్ గుప్తా పేరును సిఫార్సు చేశారు. ఐసీసీ ఛైర్మన్ జయ్ షా ఆమోదం తెలిపిన తర్వాత, సంజోగ్‌ను ఐసీసీ సీఈఓగా నియమించారు.జియోస్టార్‌లో పనిచేసిన సంజోగ్ గుప్తా ఐసీసీకి మరింత ఆదాయాన్ని తీసుకురాగల వ్యాపార నైపుణ్యాన్ని కలిగి ఉన్నందున సీఈఓగా నియమించి ఉండవచ్చు.క్రీడా వ్యూహాలు, కమర్షియలైజేషన్‌లో సంజోగ్ గుప్తాకు అపారమైన అనుభవం ఉంది. ఇది ఐసీసీకి చాలా ఉపయోగపడుతుందని ఐసీసీ ఛైర్మన్ జయ్ షా అన్నారు. మీడియా రంగం నుంచి ఒక వ్యక్తి ఐసీసీకి సీఈఓ కావడం బహుశా ఇదే మొదటిసారి కావొచ్చు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ గేమ్స్‌లో క్రికెటును చేర్చడం, క్రికెట్ కమర్షియలైజేషన్ నెక్స్ట్ లెవల్ కు వంటి పరిణామాల నేపథ్యంలో సంజోగ్ గుప్తా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.హాట్‌స్టార్, జియోల బ్రాడ్‌కాస్టింగ్ వ్యాపారాలు విలీనం అయిన తర్వాత ఏర్పడిన జియోస్టార్ సంస్థ చాలా పెట్టుబడులు పెట్టింది. ఈ సందర్భంలో అది ఇషాన్ ఛటర్జీని సీఈఓగా నియమించింది. ఛటర్జీ యూట్యూబ్ ఇండియా అధిపతిగా ఉండి గతేడాది(2024) జియోస్టార్‌లో చేరారు. ఇప్పుడు అతను సీఈఓగా నియమితులయ్యారు.

## ట్రిపుల్ సెంచరీ చేసిన వియాన్ ముల్డర్



టెస్టు క్రికెట్లో అరుదైన రికార్డు నమోదైంది. జింబాబ్వే, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్‌లో వియాన్ ముల్డర్ ట్రిపుల్ సెంచరీ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ రెండవ రోజున సోమవారం నాడు ఆటలో భాగంగా కేవలం 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసి అరుదైన ఘనత సాధించాడు.వియాన్ ముల్డర్ ప్రపంచంలోనే కెప్టెన్‌గా తన తొలి టెస్ట్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా దక్షిణాఫ్రికా బ్యాటర్ నిలిచాడు. తెంబా బావుమా జింబాబ్వేతో జరుగుతున్న ఈ సిరీస్‌లో భాగం కాలేదని, అతని స్థానంలో కేశవ్ మహారాజ్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. కానీ గాయం కారణంగా కేశవ్ మహరాజ్ జింబాబ్వేతో రెండవ టెస్ట్‌కు దూరమయ్యాడు. కేశవ్ మహరాజ్ స్థానంలో ముల్డర్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. ఈ క్రమంలో కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లోనే టెస్టు క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్ గా వియాన్ ముల్డర్ నిలిచాడు. వియాన్ ముల్డర్ చేసింది టెస్ట్ చరిత్రలో రెండవ అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ. కాగా ఈ జాబితాలో తొలి స్థానంలో టీమిండియా మాజీ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నాడు. సెహ్వాగ్ ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి వియాన్ ముల్డర్ చాలా దగ్గరగా వచ్చాడు. కానీ సాధ్యం చేసుకోలేకపోయాడు. డాషింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో దక్షిణాఫ్రికా జట్టుపైనే 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ. 17 ఏళ్లు గడిచినా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. తాజాగా 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా బ్యాటర్ ముల్డర్ ఈ జాబితాలో రెండవ స్థానంలో నిలిచాడు. వీరి తరువాత మూడో స్థానంలో ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఉన్నాడు. బ్రూక్ గత సంవత్సరం పాకిస్తాన్‌పై 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయడం తెలిసిందే. దక్షిణాఫ్రికా తరఫున ఓ ఇన్నింగ్స్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో హాషీం ఆమ్లా 311 పరుగులను దాటేశాడు. టెస్టుల్లో క్వాడ్రపుల్ సెంచరీ చేసిన వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ బ్రియాన్ లారా రికార్డుపై కన్నేశాడు.

# టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కష్టమైన నిర్ణయమే

**శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు**

**అసాధారణ బ్యాటింగ్‌తో మా పతనాన్ని శాసించాడు**

**ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్**



టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అసాధారణ బ్యాటింగ్‌తోనే రెండో టెస్ట్‌లో ఓటమిపాలయ్యామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో అతను సుదీర్ఘ బ్యాటింగ్ చేయడంతో తమ బౌలర్లు, ఫీల్డర్లు అలసిపోయారని, ఎంత పుంజుకునే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదని చెప్పాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 608 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకే ఆలౌటైంది. ఆకాశ్ దీప్(6/99) సంచల బౌలింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో డబుల్ సెంచరీ, సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్(269, 161)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడాన్ని సమర్థించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని తెలిపాడు. ముఖ్యంగా రెండు తప్పిదాలు తమ విజయవకాశాలను దెబ్బతీసాయని చెప్పాడు. ‘ఈ మ్యాచ్‌లో రెండు క్షణాలు కీలకంగా మారాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను 200/5 కట్టడి చేసినప్పుడు మేం చాలా సంతోషించాం. కానీ వారిని త్వరగా ఆలౌట్ చేయలేకపోయాం. మా బ్యాటింగ్ సమయంలో 80 పరుగులే 5 వికెట్లు కోల్పోయాం. అక్కడి నుంచి తిరిగి పుంజుకోవడం చాలా కష్టం. ఈ రెండు తప్పిదాలే మా విజయవకాశాలను దెబ్బతీసాయి.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కష్టమైన నిర్ణయమే. కానీ నేను ముందుగా చెప్పినట్లు ప్రత్యర్థిని 200/5 కట్టడి చేశాం. అప్పుడు అందరూ సంతోషించారు. కానీ ఆట జరుగుతున్నా కొద్దీ పరిస్థితులు మా కంటే భారత్‌కే ఎక్కువ అనుకూలించాయి. ఈ మ్యాచ్‌లో మా కంటే భారత పేసర్లు మెరుగైన ప్రదర్శన చేయడంపై ఎలాంటి ఆందోళన లేదు. మేం కూడా ప్రతిదీ ప్రయత్నించాం. ప్రణాళికలను మార్చాం. జట్టు విజయం కోసం చేయగలిగినదంతా చేశాం. కానీ ప్రత్యర్థి ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు తిరిగి మూమెంటమ్ అందుకోవడం చాలా కష్టం. అది వరల్డ్ బెస్ట్ టీమ్ అయిన భారత్‌పై మరీ కష్టం.శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. అసాధారణ బ్యాటింగ్‌తో మా పతనాన్ని శాసించాడు. సుదీర్ఘమైన మ్యాచ్‌లో ఆఖరి రోజు బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. మా ఆటగాళ్లంతా పూర్తిగా అలసిపోయారు. అయితే ఇది మళ్లీ మళ్లీ ఎదుర్కొనే పరిస్థితి. ఇందుకు అలవాటు పడాలి. జెమీ స్మిత్ జట్టులోకి వచ్చినప్పటి నుంచి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్ కీపర్‌గా గుర్తింపు పొందకున్నా.. బ్యాట్‌తో అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. సహజమైన ఆటతో చెలరేగుతున్నాడు. హ్యారీ బ్రూక్ ఆడిన విధానం అద్భుతం. అతని ప్రదర్శన మా విజయానికి సరిపోకపోయినా గొప్పది. ఈ ఓటమి గురించి చర్చిస్తాం. ఈ వారం మాకు కఠినంగా గడిచింది. . లార్డ్స్‌లో ఎలా పుంజుకుంటామో చూడాలి.’అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.

# కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంతో మెరుగయ్యాడు

**ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు భారత్ అస్సలు భయపడదు**

**టీమిండియాపై సర్వత్రా ప్రశంసల జల్లు**

ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో విజయం సాధించిన టీమిండియాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఆదివారం ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో టీమిండియాకు ఇదే తొలి విజయం. దాంతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టును మాజీ క్రికెటర్లు కొనియాడుతున్నారు. ముఖ్యంగా భారత్‌పై అవకాశం వచ్చినప్పుడల్లా అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు కూడా భారత్ విజయాన్ని ప్రశంసిస్తున్నారు. ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు భారత్ అస్సలు భయపడదని మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ అన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను కోహ్లీ కెప్టెన్సీతో పోల్చడం సరికాదని నాజర్ హుస్సేన్ తెలిపాడు.’రెండో టెస్ట్ విజయంతో భారత జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. భారత్ ఆట చూస్తుంటే ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు ఏ మాత్రం భయపడమన్నట్లుగా ఉంది. జట్టులో ప్రతీ ఒక్కరిపై టీమ్‌మేనేజ్‌మెంట్ నమ్మకంతో ఉంది. శుభ్‌మన్ గిల్ సారథిగా సత్తా చాటాడు. బ్యాటర్‌గానూ జట్టును ముందుండి నడిపించాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌కు ఇది తొలి విజయం. చరిత్రలో నిలిచిపోయే క్షణాలు. ఈ ఉత్సాహంతో లార్డ్స్‌లో మరింత దూకుడుగా ఆడే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌పై 20 వికెట్లు తీయడం అతిపెద్ద అచీవ్‌మెంట్. టీమిండియా బౌలింగ్ కాంబినేషన్ బాగుంది. లార్డ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా కూడా జట్టుతో కలుస్తాడు. అప్పుడు టీమిండియా బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా మారుతోంది. ఇంగ్లండ్ బౌలర్ బషీర్ ఎక్కువగా పరుగులివ్వడం ఇంగ్లండ్‌కు నష్టం చేసింది.’అని మాంటీ పనేసర్ చెప్పుకొచ్చాడు.కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంతో మెరుగయ్యాడు. తొలి టెస్ట్‌లో అతను ఇతరుల సలహాలపైనే ఎక్కువగా ఆధారపడ్డాడు. డగౌట్ సూచనలను ఫాలో అయ్యాడు. కానీ రెండో టెస్ట్‌లో మాత్రం చాలా పరిణతి కనబర్చాడు. పంత్, కేఎల్ రాహుల్ సాయం తీసుకున్నా.. సొంతంగా నిర్ణయాలు తీసుకుంటూ నిఖార్సైన కెప్టెన్‌గా కనిపించాడు. అయితే శుభ్‌మన్ గిల్‌ను కోహ్లీతో పోల్చడం సరికాదు. గిల్ మైదానంలో చాలా ప్రశాంతంగా ఉంటాడు.’అని నాజర్ హుస్సేన్ చెప్పుకొచ్చాడు.

## కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి

**ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్**

టీమిండియా విజయం సాధించాలంటే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ సూచించాడు. కుల్దీప్ యాదవ్ టీమిండియాకు ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడని చెప్పాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా భారత తుది జట్టు గురించి మాట్లాడిన మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.’భారత స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చారు. రెండో ఇన్నింగ్స్‌లో చెరో వికెట్ పడగొట్టారు. అయితే కుల్దీప్ యాదవ్ లేకుండా టీమిండియాకు 20 వికెట్ల పడగొట్టే సామర్థ్యం ఉందా? కుల్దీప్ యాదవ్ టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడనుకుంటున్నా. అతను తుది జట్టులోకి వస్తే ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడనేది నా అంచనా. రెండో టెస్ట్‌లోనే అతనికి అవకాశం దక్కుతుందని భావించా.’అని మైఖేల్ క్లార్క్ తెలిపాడు.పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి విషయంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో ఆసక్తికరంగా ఉందని క్లార్క్ తెలిపాడు. ‘నితీష్ కుమార్ రెడ్డి ఏం చేస్తారో? అతన్ని కొనసాగిస్తారా? పక్కనబెడుతారా? చాలా ఆసక్తికంగా ఉంది. రెండో టెస్ట్‌లో అతను అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ ఆస్ట్రేలియా గడ్డపై అతని సత్తా ఏంటో మనమంతా చూశాం.అతను జట్టుకు కావాల్సిన పరుగులు చేయడంతో పాటు కావాల్సిన ఓవర్లు బౌలింగ్ చేయగలడు. కానీ ప్రస్తుతం టీమ్‌మేనేజ్‌మెంట్ అతని గురించి సమాలోచనలు చేస్తుంది. బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు కాబట్టి బౌలింగ్ విభాగంలో ప్రసిధ్ కృష్ణపై వేటు పడవచ్చు. బుమ్రా కోసం అతన్ని తుది జట్టు నుంచి తప్పించవచ్చు.’అని మైఖేల్ క్లార్క్ పేర్కొన్నాడు.





# చిరు సినిమాలో నటిస్తున్నా: వెంకటేశ్

స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన 'నాట్స్ 2025'లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వెంకీ చిరంజీవి సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటు-ంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3' సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు- మరో భారీ ప్రాజెక్ట్‌లో నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్' అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది పెద్ద పండగకు 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి - చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు- బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు. ఇందులో చిరు సరసన నయనతార నటిస్తున్నారు. దీంట్లో శివశంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో చిరు సందడి చేయనున్నారు.

# ఎర్రటి చీరలో సామ్.. స్టన్నింగ్ లుక్స్!

స్టైలిష్ లుక్స్‌లో ఎప్పుడూ టాప్‌లో ఉండే సమంత తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేసింది. రెడ్ శారీ, హెవీ డిజైన్ ఉన్న బ్లౌజ్‌తో యాక్టివ్‌గా స్ట్రీట్‌లో వాక్ చేసిన ఫోటోలు చూసిన నెటిజన్లు, "సామ్ ఇన్ ఫైర్ మోడ్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. డెట్రాయిట్ వీధుల్లో ప్రాజెక్టు షూటింగ్ సమయంలో తీసిన ఈ స్టన్నింగ్ లుక్ ఆమె న్యాయేజ్ ఫ్యాషన్‌కు బ్రాండ్ అంబాసడర్ అని మరోసారి రివీల్ చేసింది. ఈ లుక్‌లో సమంత ధరించిన రెడ్ చీరకు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయిన బ్లౌజ్ డిజైన్, అలాగే హైరస్టైల్, మేకప్ అన్ని మినిమల్‌గా ఉండటమే కాకుండా క్లాస్‌నెస్‌తో స్టైల్ బ్లెండ్ అయినట్టుగా కనిపించింది. నడకలోని ఆ కాన్ఫిడెన్స్, ఫేస్‌లో ఆ కళ ఆమె అందాన్ని మరో లెవెల్ కు తీసుకు వెళ్లాయి లక్షల్లో లైక్స్, వేలల్లో కామెంట్స్ రావడంతో ఆమె ఫాలోయింగ్ ఏ రేంజ్‌లో ఉందో చెప్తుంది. ఇక సమంత కెరీర్‌పరంగా ప్రస్తుతం బిజీగా ఉంది. ప్రస్తుతం రక్త బ్రహ్మాండ అనే ప్రాజెక్టుతో పాటు ఓ షో హెూస్ట్ చేయ-ఁబోతున్నట్లు టాక్. ఇటీవలే హెల్త్ ఇష్యూస్ నుంచి రికవరీ అయి మళ్లీ ఫిట్‌గా రీ ఎంట్రీ ఇచ్చిన సమంత, ఇప్పుడు రెగ్యులర్‌గా వర్కౌట్, పిలేట్స్, స్పిరిచువల్ ట్రావెల్స్‌తో మెంటల్‌గా స్ట్రాంగ్ గా ముందుకు సాగుతోంది. ఆమె లైఫ్ స్టైల్ యూత్‌కు పెద్ద ఇన్‌స్పిరేషన్. పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఎప్పుడూ ఓపెన్‌గా ఉంటూ, కొత్తగా ఏదైనా ట్రై చేయడంలో ముందుండే సమంత, ఇప్పుడు మళ్లీ తన ఫోటోషూట్‌లు, హెల్త్ అప్‌డేట్స్‌తో సోషల్ మీడియాలో జోరుగా కొనసాగుతోంది. ప్రత్యేకించి ఈ రెడ్ చీర లుక్ ఆమెను మళ్లీ ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చింది. ఫ్యాన్స్ అయితే "ఈ లుక్‌తో మళ్లీ సినిమాల్లో బోల్డ్ రోల్స్ చేస్తున్న సమంతని చూడాలని ఉంది" అని అంటున్నారు.





# సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

## స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడు-పొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.



# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.



# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మె-ఁత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.




# కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ - చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463